ChimataMusic.com

# కాపురం.. కొత్త కాపురం..

**చిత్రం: కొత్తకాపురం (1975)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: C నారాయణ రెడ్డి**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

కాపురం.. కొత్త కాపురం..

కాపురం.. కొత్త కాపురం..

ఆలుమగలు కట్టుకున్న అనురాగ గోపురం..

కాపురం.. కొత్త కాపురం..

ఆలుమగలు కట్టుకున్న అనురాగ గోపురం..

కాపురం.. కొత్త కాపురం..

**చరణం 1:**

పాకలో వున్నా, అది పసిడి మేడగా..

మండుటెండలో వున్నా మల్లెల నీడగా..

పాకలో వున్నా, అది పసిడి మేడగా..

మండుటెండలో వున్నా మల్లెల నీడగా..

వున్నంతలో చెప్పలేని తీపిని అందించేది..
గోరంతలో కొండంత తృప్తిని కలిగించేదే..

కాపురం.. కొత్త కాపురం..
ఆలుమగలు కట్టుకున్న అనురాగ గోపురం..

కాపురం.. కొత్త కాపురం..

**చరణం 2:**

తన పతియే కనిపించే దైవమనీ..
తన సతియే ఫలియించిన పుణ్యమనీ..
తన పతియే కనిపించే దైవమనీ..
తన సతియే ఫలియించిన పుణ్యమనీ..

ఒకరినొకరు తెలుసుకుని.. ఒకటిగా నడచుకుని..
బ్రతుకంతా.. పచ్చదనం..
బ్రతుకంతా పచ్చదనం పండించుకొనేదే

కాపురం.. కొత్త కాపురం..

**చరణం 3:**

చీకటిలో చిరునవ్వులు వెలిగించుకునీ..
బాధలలో ఆనందం పంచుకుని..
చీకటిలో చిరునవ్వులు వెలిగించుకునీ..

బాధలలో ఆనందం పంచుకునీ..

కలిమిలో పొంగకా లేమిలో కృంగకా..
వెలుగు నీడలొక్కట్టిగా కలబోసి చూసేదే..

కాపురం.. కొత్త కాపురం..
ఆలుమగలు కట్టుకున్న అనురాగ గోపురం..

కాపురం.. కొత్త కాపురం..